

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 18 జూలై 2024 9 పేజీలు

# కుక్కల బెడద దూరమయ్యేనా..??



- హైదరాబాద్ ఘటనతో సీఎం స్పందన
- బాలుడి మృతిపై కమిటీకి ఆదేశాలు
- వరుస ఘటనలకు ఇకనైనా తెర పడేనా..?



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల బెడద తీవ్రమై తరచూ దాడులకు పాల్పడుతున్నాయంటూ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్ జవహర్ నగర్‌లో 18 నెలల బాలుడిపై కుక్కలు దాడి చేసిన ఘటనలో చిన్నారి ప్రాణాలను కోల్పోయాడు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలుడు మృతి పై విచారం వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలో మళ్లీ కుక్కల దాడులు పునరావృత్తం కావద్దని కమిటీ వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఇకనైనా గ్రామాల్లో కుక్కల బెడదకు పరిష్కారం దొరకాలని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2లో..

## హుజరాబాద్‌లో పిచ్చికుక్కల స్వైర విహారం

- 25 మందికి గాయాలు

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణంలోనీ పలు వీధుల్లో బుధవారం రాత్రి పిచ్చి కుక్కలు స్వైర విహారం చేశాయి. వాటి దాడుల్లో 25 మంది గాయపడగా ఇద్దరినీ వరంగల్ ఎంజీఎం కు తరలించారు. హుజరాబాద్ పట్టణంలోని మామిళ్ల వాడ ప్రతాప్ వాడ, విద్యానగర్ గాంధీ నగర్ లలో పిచ్చి కుక్కలు రోడ్డుపై వెళున్న వారిని కరిచాయి. ప్రతాప్ వాడ చెందిన ఒక అమ్మాయిని పిచ్చికుక్క కరవగా ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.

### సింగరేణి ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో

# భారీ ప్రమాదం....

- ఇద్దరు కార్మికులు మృతి
- తొలి పండుగ ఏకాదశి రోజే భారీ ప్రమాదం
- మట్టిలో కూరుకొని ఫిట్టర్, జనరల్ మజ్దూర్ మృతి
- రక్షణ లేకనే భారీ ప్రమాదం

2లో..

**సూర్య, సెంటినరీ కాలనీ**





మృతులు



ప్రమాదం జరిగిన స్థలం





గాయపడ్డ కార్మికులు

# పనులు చేపట్టిన కాంట్రాక్టర్

### "సూర్య" కథనానికి స్పందన

**సూర్య - సుల్తానాబాద్**

సూర్య ఎఫెక్ట్

"నాసి రకం పనులు – నాణ్యత లోపించిన రోడ్డు" శీర్షిక తో ఈ నెల 8 న "సూర్య" లో ప్రచురించిన కథనానికి కాంట్రాక్టర్ స్పందించాడు. వివరాల్లోకి వెళితే ఇటీవల సుల్తానాబాద్ నుండి గట్టేపల్లి గ్రామం వరకు నూతనంగా (మిగతా 2లో)



# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

-వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 23, 779 రైతుల కు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఈ క్రింది రైతు వేదికల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని (మిగతా 2లో)



# కుక్కల బెడద దూరమయ్యేనా..?

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఇటీవల కాలంలో గ్రామాల్లో కాకుండా నగరాల్లో సైతం పెరుగుతున్న కుక్కల స్వైర విహారం తో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పిల్లలు, మహిళలు ఉదయం, పగలు, రాత్రి వేళల్లో రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పాఠశాలలకు పిల్లలను పంపించేందుకు వారి వెంట తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వెళ్లి పంపించాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో పలు గ్రామాల్లో పలువురి పై కుక్కలు దాడి చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గ్రామాల్లో ప్రజలు పలుమార్లు పంచాయతీ సర్పంచ్, పాలకవర్గాలకు, అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో సుమారు నిత్యం వందలాదిగా కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గతంలో నూతన పంచాయతీ రాజ్ చట్టంలో కఠినమైన నిబంధనలు పొందుపరచడంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా గత మాజీ సర్పంచ్, పాలకవర్గాలు వెనకడుగు వేసే పరిస్థితులు ఉండేవి. ఈ పంచాయతీ చట్టంలో కుక్కలను చంపిన ఫిర్యాదులో సర్పంచ్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసే వరకు వెళ్లింది.

**నూతన చట్టమే అడ్డంకి..**

గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గాలు గ్రామాల్లో కుక్కల బెడదను తొలగించడానికి వాటిని చంపే కార్యక్రమం చేపట్టినా.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టం అందుకు అడ్డంకిగా మారింది. నేటి సమాజంలో నిత్యం సెల్ఫోన్, వాట్సాప్, సోషల్ మీడియా రావడంతో గిట్టని వారు చిత్రీకరించి వైరల్ చేయడంతో వెనకడుగు వేశారు. అయితే ఇటీవల కాలంలో కుక్కల దాడులు పెరిగిపోవడం, చిన్నారుల ప్రాణాల మీదకు రావడం జరుగుతుంది. తాజాగా హైదరాబాద్ జవహర్ నగర్ ఘటనపై ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించడం, చిన్నారి మృతి పై బాధాకరం వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో మళ్లీ ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కమిటీ వేయడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సీఎం స్పందనతోనైనా గ్రామీణ, నగర ప్రాంతాల్లో కుక్కల బెడదని దూరం చేసేందుకు చర్యలు వేగవంతం కావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సింగరేణి ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో భారీ ప్రమాదం...

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ క్వారీ లో బుధవారం జరిగిన భారీ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా మరో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. క్వారీ లో నార్త్ సైడ్ లో ట్రిప్ మెన్ షెల్టర్ భాగంలో గత మూడు రోజుల క్రితం క్వారీ నుండి వెళ్లే భారీ పైప్ లైన్ లీక్ అయ్యింది. దీనిని మరమ్మత్తు చేయడానికి భారీ కందకం తవ్వారు. లీకేజ్ పైప్ లైన్ నీటిని అరికట్టడానికి ఈఈ పంప్ సెక్షన్ ఇంచార్జ్ తేజ ఆధ్వర్యంలో ఫిట్టర్ ఉప్పుల వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ లు గాదం విద్యాసాగర్, ముదం సమ్మయ్య, ఎర్ర శ్రీనివాస్ రాజ్ లు నీటి పైప్ లైన్ బొదిగే లోకి దిగి పనులు నిర్వహిస్తున్నారు. సుమారు 10 ఫీట్ల లోతుల్లో పనిచేస్తుండగా అనుకోని రీతిలో ఒకేసారి మట్టి కూలింది. ఈ క్రమంలో సెంటినరీ కాలనీ కి చెందిన సి2-199 క్వార్టర్ కి చెందిన ఫిట్టర్ ఉప్పుల వెంకటేశ్వర్లు, ఎస్టీ2-1316 కి చెందిన గాదం విద్యాసాగర్ మట్టి లో కూరుకుపోయి మృతి చెందారు. అక్కడే ఉన్న ఇద్దరు మజ్దూర్ లు అయిన ఎస్టీ2-1793 కి చెందిన ముదం సమ్మయ్య, పెద్దపల్లి కి చెందిన ఎర్ర శ్రీనివాస్ రాజ్ లు తప్పించుకొనే క్రమంలో నడుము వరకు మట్టి కూరుకుపోయి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. ఈ ప్రాంతంలో భారీ గుంత చుట్టు ఉన్న మట్టిని మధ్యాహ్నం 03.00 గంటల ప్రాంతంలో షావెల్ ఆపరేటర్ విద్యాసాగర్ తొలగించారు. ఈ ప్రాంతంలో నీటి లీకేజ్ తో మట్టి కుంగిపోవడం, దీనికి తోడు వర్షం పడడం, పక్క నుండి భారీ వాహనాలు అయిన డంపర్లు నడుస్తుండడం తో మట్టి కుంగిపోయిన ట్లు సమాచారం. రక్షణ చర్యలు సరిగ్గా తీసుకోలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని కార్మిక సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. మృతదేహాలను, గాయపడ్డ ఇద్దరిని గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ప్రమాదం తెలుసుకున్న వెంటనే సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ కి టిబిజికెఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, సిఐటియు యూనియన్ నాయకులు దొమ్మాటి కొమురయ్య, గౌతం శంకరయ్య, తదితరులు చేరుకొని వివరాలను తెలుసుకున్నారు. సంస్థ డైరెక్టర్( పి అండ్ పి) జి.వెంకటేశ్వర్ రెడ్డి వచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించిన కొద్దిసేపటికే ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జిఎం కందుకూరి హరి నారాయణ గుప్తా లు చేరుకొని వివరాలు సేకరించారు.

# ప్రజాస్వామ్య పునరుద్ధరణకు హజరత్ ఇమామ్ హుసేన్ త్యాగం ప్రేరణ కావాలి

**- ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్**

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలోని పురాతన జామా మసీదు వద్ద ఆశిరా?నా వద్ద పదవ మొహర్రం యౌమే అషూర సందర్భంగా ఎంఐఎం పార్టీ సిటీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ ఖమరుద్దీన్ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ హాజరయ్యారు. పీరీల వద్దకు వచ్చిన నగర యావత్తు ప్రజానీకానికి షర్బతును పంపిణీ చేశారు ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ రాక్షస పాలకులకు ఎదురు నిలచి ధర్మాన్ని, ప్రజా హక్కులను కాపాడడం కోసం హజ్రత్ ఇమామ్ హుస్సేన్ తదితరులు చేసిన మహోన్నత త్యాగాలు ప్రపంచానికి చాటాయన్నారు. ప్రజల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు దుర్మార్గాలు, దౌర్జన్యాలపై పోరాడుతూ ప్రాణాలతో సహా సర్వస్వాన్నీ అర్పించిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని మొహర్రం సందర్భంగా గుర్తుచేశారు. ధర్మపరిరక్షణ కోసం సమాజానికి అండగా నిలిచేందుకు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలి అన్నారు. ఇమామ్ హుస్సేన్ ప్రాణత్యాగం వెనుక ఒక మహోన్నత లక్ష్యం ఉంది.. దాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నించడమే అమరులకు మనమందించే అసలైన నివాళి అని చెప్పారు. మొహర్రం సందర్భంగా ఆ మహనీ యుల త్యాగాలను స్మరించుకుంటూ ఎంఐఎం ఆధ్వర్యంలో షర్బతును పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, మౌలాన ఖయ్యూం జియాయి, యూసుఫ్ బాబా, ఆయూబ్ ఖాన్, ఖదీర్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి చేయడం చేతకాక నిరసన వ్యక్తం చేయడం హాస్యాస్పదం

**- కాంగ్రెస్ నాయకులు గందె కల్పన విశ్వేశ్వరరావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

60 వ డివిజన్ కార్పొరేటర్ వాల రమణారావు అభివృద్ధిపై నిరసన వ్యక్తం చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు గందె కల్పన విశ్వేశ్వరరావు ఖండించారు.వారు మాట్లాడుతూ గత మూడు పర్యాయాలుగా నుండి మీరు 60 వ డివిజన్ కు ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు.ఇన్నిరోజులు నుండి గుర్తుకు రాని డివిజన్ అభివృద్ధి , ప్రజల కష్టాలు ఇప్పుడే ఎందుకు గుర్తుకు వచ్చాయి!? మీ నిర్లక్ష్యం తో డివిజన్ ఎంతో నష్టపోయింది., కరీంనగర్ నడి బొడ్డున ఉన్న 60 వ డివిజన్ మీ అశ్రద్ధ మరియు నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదు ,దానికి మీరే కారకులు... డివిజన్ వాసుల ఆగ్రహానికి గురై ఇప్పుడు నిరసన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.ఇప్పుడు కూడా మీరే కార్పొరేటర్ , మీ



పార్టీ వాడే మేయర్, ఎమ్మెల్యే కూడా మీ పార్టీ వారే కదా., ఎందుకు అభివృద్ధి చేయలేదో మీ వాళ్లనే అడగండి , కానీ ఇప్పుడు వచ్చిన ప్రజా ప్రభుత్వం వారి నిర్లక్ష్యం కాదుకదా మీకు డివిజన్ అభివృద్ధి చేయడం చేతకాక ఇలా నిరసన వ్యక్తం చేయడం డివిజన్ కార్పొరేటర్ గా మీకు మీరు విలువ తగ్గించుకున్నట్టే , ఇది చాలా హాస్యాస్పదం అని అన్నారు.

# పనులు చేపట్టిన కాంట్రాక్టర్

(మొదటి పేజీ తరువాయి)

తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి నాసిరకం పనులతో అసంపూర్తిగా చేపట్టారు. “సూర్య” కథనంతో కదిలిన సదరు కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపుల మట్టి పోసి అసంపూర్తిగా నిలిచిన పనులను తిరిగి చేపట్టాడు. “సూర్య” కథనంపై స్పందించిన కాంట్రాక్టర్ రోడ్డు పనులను తిరిగి చేపట్టడం పట్ల కాంగ్రెస్ పార్టీ గట్టేపల్లీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూల సత్యం గౌడ్, మాజీ సర్పంచ్ గుర్రం స్వరూప రాజన్న గౌడ్ తో పాటు పలువురు నాయకులు “సూర్య” కు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. వేములవాడ మండలం మారపాక, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, కోనరావుపేట మండలం నిజామాబాద్, వేములవాడ అర్బన్ మండలం హన్మాజీపేట, తంగళ్ళపల్లి మండలం తాడూరు, ముస్తాబాద్ మండలం బదనకల్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, ఇల్లంతకుంట, వీర్నపల్లి, రుద్రంగి రైతు వేదికల్లో కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతు వేదికలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద రైతుల రుణ మాఫీ వివరాల జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. రుణమాఫీ పొందే రైతులు వారి గ్రామాల్లోని ఆయా ప్రదేశాల వద్ద జాబితా సరిచూసుకోవాలని కోరారు. రైతు వేదికల వద్ద కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు సందేశం ఇవ్వనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. రైతు వేదికల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాలకు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఇక్కడ మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకలవ్య జయంతి సందర్భంగా పండ్లు సీట్లు పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో తొలి ఏకాదశి ఏకలవ్య జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు సీట్లు పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కేమసారం తిరుపతి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గురుశిష్యుల బంధానికి నిదర్శనంగా ఏకలవ్యుడు ఏకలవ్య జయంతి జరుపుకోవడం చాలా గర్వకారణం దేశమంతట ఒకే భాషతో కలుపుగోలుతనంతో ఏకలవ్య నిదర్శనంగా తీసుకోవడం జరుగుతుంది తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలలో ప్రభుత్వమే అధికారికంగా జయంతిని నిర్వహించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చెప్పడం జరిగింది దాని వెంటనే ఏర్పాటు చేయాలి వారు వెంటనే స్పందించి 30 కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.అందులో ఎరుకల కార్పొరేషన్ లేకపోవడం ప్రకటించకపోవడం చాలా బాధాకరం ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎరుకల కులస్తుల కోసం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర నాయకులు బిజిలి సమ్ములు ఉండాడి సాగర్ ఉండాడి వెంకటేష్ బిజిలి రమేష్ మొగిలి వెంకటేష్ కూతాడి కుమారస్వామి కెమసారం స్వామి కెమసారం తిరుపతి జిల్లా నాయకులు రేవెల్లి సతీష్ రెవెల్లి శ్రీకాంత్ అంగిడి రవి బిజిలి నాగరాజు గిరిజన సంఘ నాయకులు శ్రీకాంత్ రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

## - కాంగ్రెస్ నాయకులు మెండి చంద్రశేఖర్ (మార్షల్)

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు మెండి చంద్రశేఖర్ (మార్షల్) డిమాండ్ చేశారు.
కరీంనగర్ లోని ఒక హొటల్ లో మెండి చంద్రశేఖర్ (మార్షల్) పలువురు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ (మార్షల్) మాట్లాడుతూ కిసాన్ నగర్ లోని వ్యవసాయ మార్కెట్ లో ఇంటిగ్రెటెడ్ మార్కెట్ లో షెడ్ మరియు గద్దె లను తొలగించడం పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్, మున్సిపల్ ప్రజాప్రతినిదులు, సిబ్బంది అదనంగా రాక్ కటింగ్ పేరుతో రూ.80 లక్షలు బిల్లు రికార్డు చేసుకొని తీసుకున్నారని తెలిపారు. గాంధీ రోడ్ కూడలిలో మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు పనుల్లో భాగంగా 45 ఫీట్ల బోర్ కేసింగ్ వేసి 150 ఫీట్లు బిల్లు రికార్డు చేసుకున్నారు. ఏ బోర్ కైనా 150 ఫీట్ల కేసింగ్ ఉండదు. ఇదెలా రికార్డు అయిందని ప్రశ్నించారు, దీనికి అదనంగా 90 లక్షల బిల్లులు వేసినారు, గాంధీచౌరస్తాలో మహాత్మాగాంధీ విగ్రహం మొదటి సారి స్థాపించి తొలగించగా మరొక విగ్రహం కొనుగోలు చేసి ఏర్పాటు చేశారు. మొదట కొనుగోలు చేసిన విగ్రహం ఎక్కడ ఉంది. దీని బిల్లు ఎవరు భరించారో చెప్పాలని డిమాండ్ చేశారు. గీతాభవన్ జంక్షన్ పనుల్లో అవినీతి అవినీతికి పాల్పడి, సుమారు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉండగా, రూ.1.50 కోట్లు బిల్లు రికార్డు చేసుకొని తీసుకున్నారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిన మాట వాస్తవమని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల (మల్టీపర్పస్ స్కూల్) పార్కు అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక్కో పనిపై రెండింతల బిల్లును రికార్డు చేసి తీసుకుంటున్నారని తెలిపినారు. స్మార్ట్ సిటీ పనులు ప్రారంభమైనప్పటి నుంచి కొన్ని అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు పొంది, తిరిగి సీఎం అష్యూరెన్స్ పథకం కింది కూడా అవే పనులకు బిల్లులు రికార్డు చేస్తున్నారని, ఈ అవినీతిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాత్ర ఉందని తేల్చి చెప్పినారు. స్మార్ట్ సిటీ అవినీతి పనులపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేసిన లేఖ ద్వారా కోరినారు. మున్సిపల్ చరిత్రలో ఇంత అవినీతిమయమైన మియాలను చూడలేదు, మచ్చలేని మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు చేస్తే నాలుక కోస్తాం అని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడిన మేయర్ సునీల్ రావు పై మంత్రి కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్మార్ట్ సిటీ కేంద్రంగా భారీ అవినీతి జరిగిందని నిత్యం పత్రికల్లో వస్తుంది ప్రతి అవినీతి పనిలో నీ హస్తం ఉంది నీ మోచేతి నీళ్లు త్రాగే కొందరి కార్పొరేటర్ల హస్తం కూడా ఉంది కాదని ఒప్పుకుంటావా మేయర్? నీ పార్టీకి చెందిన మాజీ మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందంటూ నీ మీద కేసు పెట్టిండు, నీ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ప్రజావాణిలో వెళ్లి ఫిర్యాదులు చేస్తుండ్రు ఐదు సంవత్సరాల పాలనలో నీవు చేసిన అవినీతి గురించి చెప్పాలంటే సిగ్గు అనిపిస్తుంది అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రకాష్, గంట శ్రీనివాస్, వైద్యుల అంజన్ కుమార్, ఆకుల నరసయ్య, కాశిట్టి శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



రైతును రాజు చేయడమే లక్ష్యంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతులని, అందుకే ఆ రైతు ముఖంలో ఆనందం చూడాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కోట్లాది రూపాయలు ఖర్చయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీని అమలు చేస్తుందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీలో తొలివిడత లక్ష రూపాయల రుణం వరకు రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని అందరితో పంచుకోవడం కోసం హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమాన్ని టీవీ మానిటర్ ద్వారా రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేలాగా వ్యవసాయ అధికారులు రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగ ఉన్నందున రైతులంతా రైతు వేదికల వద్ద జరిగే సంబరాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ నుండి భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య సౌదీ లొ మరణించగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కుటుంబానికి దహన సంస్కారానికి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కు అంజయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కురుమ కులస్తుల ఆధ్వర్యంలో భీరన్న దేవునికి బోనాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో తొలి ఏకాదశి ని పురస్కరించుకొని కురుమ కులస్తులు వారి కుల దైవమైన భీరన్న దేవునికి ఒగ్గుడోలు చప్పుళ్లతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాలతో ఆలయ వద్దకు చేరుకుని దేవదామూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుల దైవమైన భీరన్న దేవున్ని పూజిస్తే కోరుకున్న కోరిక నెరవేరుతుందని వీరి నమ్మకం. ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి ని పురస్కరించుకొని కురుమ కులస్తులు బోనాలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలు అందరూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు, కుల పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం పై మతిభ్రమించి మాట్లాడిన హరీష్ రావు

### - బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దేశంలోని చిన్న సన్నకారు రైతుల బతుకులు ఆర్థికంగా బాగుపడాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధి పథకం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న ఒక రైతు కుటుంబానికి మూడు విడతలుగా మొత్తం ఆరు వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా ఎరువులకు భారీగా సబ్సిడీ ఇస్తూ దేశంలోని 9 కోట్ల 75 లక్షల రైతు కుటుంబాలను మోడీ ప్రభుత్వం ఆదుకుంటుంటే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మీడియా సమావేశం పెట్టి ఈ పథకం పై రైతులను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం సిగ్గుచేటని, అలాగే హరీష్ రావుకు బి.అర్.ఎస్ ప్రభుత్వం కోల్పోయిన బాధలో హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఫైర్ అయ్యారు. మాజీ ముఖ్యమంత్రి కె.సి.అర్ మేనల్లుడిగా కొనసాగుతూ 10 ఏళ్లలో హరీష్ రావు ఆడిన ఆట తెలంగాణ రైతులు, ప్రజలు మరిచిపోరని, రాష్ట్రంలోని చిన్న సన్నకారు రైతులకు ఆర్థికంగా లబ్ది చేయకుండా, రాష్ట్రంలో రైతుల ముసుగులో ఉన్న బడా నేతలకు, వ్యాపారవేత్తలకు, కోటీశ్వరులకు రైతు బంధు పేర లక్షల్లో, కోట్లల్లో డబ్బులు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని పీకలలోతు అప్పుల్లోకి నెట్టి బంగారు తెలంగాణ తెస్తామని చెప్పి అప్పుల తెలంగాణగా మార్చింది మీ దద్దమ్మ సర్కార్ అయిన బి.అర్.ఎస్ సర్కార్ కాదా అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ను బేతి మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే కొత్త రాష్ట్రంలో కొత్త తెల్ల రేషన్ కార్డులు వస్తాయని వేయి కళ్లతో ఎదురుచూసిన పేద, మధ్యతరగతి ప్రజల ఆశలను ఆడియాశలు చేసింది గతంలోని మీ బి.అర్.ఎస్ సర్కార్ కాదా అని హరీష్ రావు పై మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఛీ కొట్టిన కూడా ఇంకా సిగ్గులేకుండా కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, అందులో ముఖ్యంగా రైతులకు మేలు చేసే కిసాన్ సమ్మాన్ యోజన నిధి పథకాన్ని విమర్శించడం హరీష్ రావు యొక్క దివాలకోరుతనానికి నిదర్శనమని, భవిష్యత్ లో రైతులకు మేలు చేసే పథకాల పై లేనిపోని అవాస్తవాలు మాట్లాడిన లేదా ఆరోపణలు చేసిన రైతులు ఉరికించి కొట్టె రోజులు వస్తాయని హరీష్ రావు ను బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య, వీణవంక**

రైతులకు రుణమాఫీ ప్రకటించినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఫిషర్ మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలవేని సదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రైతులకు, మహిళలకు అందరికీ మేలు జరిగేలా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని, ఇలాగే పదికాలాల పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు మల్లేష్, ఎలవేణి రమేష్, ముదిగంటి నరసింహారెడ్డి, వేల్పుల శంకర్, ఎలవేణి శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికుడి మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**



తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడి గీతా కార్మికుడు మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.... మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల నాగేశ్వర్ (59) అనే గీతా కార్మికుడు రోజువారి కుల వృత్తిలో భాగంగా బుధవారం కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి అదుపుతప్పి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలోకి వెళ్ళగా చుట్టుపక్కల ఉన్న తోటి గీతా కార్మికులు గమనించి హుటాహుటిన గాయపడిన కార్మికున్ని వద్దకు చేరి వెంటనే జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రేక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రమేష్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్, గౌడ సంఘం నాయకులు ఒల్లాల చిరంజీవి, పల్లెర్ల కొమురయ్య, బొనగాని మొగిలి, బోనగాని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. మృతుని భార్య మాచర్ల స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సీఐ వరంగంటి రవి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు

**సూర్య, వీణవంక**

నేటి (గురువారం) మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభించి, లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. రైతు వేదిక (చల్లూరు)ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు అని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని, రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారని వ్యవసాయ శాఖ అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారని, కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థికి సన్మానం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన శనిగరం మంగ వెంకటేష్ (రిటర్డ్ ఆర్మీ )ల కుమారుడు హర్షవర్ధన్ బాసర ఐఐటీ కి సెలెక్ట్ అయిన సందర్భంగా హర్షవర్ధన్ తో పాటు వారి తల్లితండ్రులను మాజీ వైస్ ఎంపీపీ విజయలక్ష్మి చందు, యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి చందు గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో కస్టపడి చదువుకొని ఉన్నత స్తానాని కి ఎదిగి తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఘనంగా భీరన్న బోనాల వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆషాడ మాసంలో యాదవలు బుధవారం భీరన్న దేవునికి బోనాలను ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా యాదవ మహిళలు సాంప్రదాయ బద్దంగా బోనాలను తలపై ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో సిర్సపల్లి రోడ్ లోని భీరన్న దేవాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా భీరన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, 3 వ వార్డ్ కౌన్సిలర్ మక్కపల్లి కుమార్ స్వామి, పెద్దలు భాషబోయిన రాజ కొమురయ్య, సదానందం, తొర్రి సమ్మయ్య, గంద్రకోట సారయ్య, భాషబోయిన ఓదెలు, సింగరేణి సమ్మయ్య, మహిళలు పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
జగిత్యాల
గురువారం 18 జూలై 2024



# గల్ఫ్ కుటుంబాలకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి

సూర్య జగిత్యాల

విదేశాల్లో ఉపాధి పొందుతూ, తెలంగాణ రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చుతున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొరకు మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు ఎక్స్ గ్రేషియా తోపాటు గల్ఫ్ లో ఉపాధి పొందుతున్న కుటుంబాలకు రాష్ట్రంలో అమలు చేయబడు సంక్షేమ కార్యక్రమాలలో, ప్రాధాన్యత ప్రత్యేక కేటాయింపు ఇవ్వాలని కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేకంగా తెలంగాణ జిల్లాల నుండి నిరుద్యోగ యువత ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలపై ఆధారపడటం సహజంగా వస్తుందన్నారు. దాదాపు 10 శాతం వరకు నిరుద్యోగ యువకులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలపైనే ఆధారపడుతున్నారన్నారు. నిరుద్యోగ యువత, స్థానికంగా ఉపాధి లభించక, విధిలేని పరిస్థితులలో కన్నతల్లిదండ్రులకు, కట్టుకున్న భార్యకు, కన్న పిల్లలకు దూరంగా ఉపాధి నిమిత్తం విదేశాలకు గల్ఫ్ పోవటం జరగుతుందన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఒకవైపు కుటుంబ సభ్యులకు దూరం కావటంతో మానసికంగా కృంగిపోతు, బలవన్మరణాలకు పాల్పడటం, అనారోగ్యాలకు, ప్రమాదాలకు గురి అవుతున్న పరిస్థితులలో అటువంటి కుటుంబాలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రాష్ట్రం నుండి దాదాపు 15 లక్షల కుటుంబాలపైన గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్నట్టు భావించినా 15,00,000, 10,000 రూ.చొప్పున వేతనం సేవింగ్ గా భావించినా ప్రతి మాసం గల్ఫ్ కార్మికులు స్వదేశానికి భారతదేశానికి 15,00 కోట్లు సమకూర్చినా అది సంవత్సరానికి 1500 12 రూ.18000 వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యం సమకూర్చబడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ ఈ 10 సంవత్సరాల కాలంలో రూ.18,000 చొప్పున10 ఏళ్లలో 1,80,000 కోట్లు అంటే రాష్ట్రం ఏర్పడ్డ ఈ 10 సంవత్సరాల కాలంలో కనీసం 1లక్ష 80,000 కోట్ల విదేశీ మారకద్రవ్యం సమకూర్చబడిందన్నారు. రూ.1,80,000 కోట్ల ఆదాయం సంపద రాష్ట్రంలో ఏ మార్గంలో



ఖర్చుపెట్టినా అందులో 10 శాతం అమ్మకపు పన్నుగా భావించిన, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా గల్ఫ్ లో ఉపాధి పొందుతున్న తెలంగాణ బిడ్డలు కనీసం రూ.18,000 కోట్లు ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చినట్టు వెల్లడించారు. ఇంత సంపద సమకూర్చినప్పటికి తెలంగాణ బిడ్డలకు, కనీసం ఒక్క రూపాయి కూడా లాభం ఒనగూర్చబడలేకపోవుట దురదృష్టకరం. కావున ఈ పరిస్థితులలో గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్న తెలంగాణ బిడ్డలు ఒకవేళ విదేశాలలో మరణిస్తే వారికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందింపజేయంతోపాటు, విదేశాల నుండి తిరిగి వచ్చేటి కార్మికులకు, వారికి స్వదేశంలో స్థిరపడుటకు, స్వయం ఉపాది పథకాలలో ప్రాధాన్యత కల్పించబడుటతోపాటు, వారి పిల్లలకు విద్యా అవకాశాలలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల ఆశ్రమ పాఠశాలలో ప్రాధాన్యత కల్పించటముతోపాటు, గృహ వసతి వంటి కార్యక్రమాలలో ప్రాధాన్యత కల్పింపబడేలా సహాయపడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

## రుణ మాఫీ చేసి రైతులను ఆదుకున్న సీఎం రేవంత్ రెడ్డి

-మాజీ ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి

సూర్య కొడిమ్యాల



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావు పేట మాజీ ఎంపీటీసీ డబ్బు జగన్ మోహన్ రెడ్డి సూర్య పత్రిక తో బుధవారం ప్రత్యేకంగా మాట్లాడారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణ మాఫీ చేసినందుకు ప్రత్యేకంగా రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ అవుతుంది అని అన్నారు. ఈ రోజు నుండి అమలు అవుతుంది అని తెలిపారు. ఈ రోజు లక్ష రూపాయల లోపు రుణ మాఫీ అవుతుంది అని అన్నారు.రైతులకు రుణ మాఫీ చేయటం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. లక్ష పైన రెండు లక్షల లోపు రుణ మాఫీ రానున్న అతి కొద్దీ రోజులలో అవుతుంది అని అన్నారు. ఈ రోజు రైతు వేదికలలో గ్రామాలలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంబరాలు చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో లక్ష రూపాయల రుణ మాఫీ చేశారు అని గుర్తు చేశారు. ఇప్పుడు ఇచ్చిన మాట కు కట్టుబడి ఆర్థికంగా ఇబ్బందీ ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేయటం రైతుల పక్షాన నిలబడ్డారు అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కి పూర్తి స్థాయిలో రైతుల మద్దతు ఉంటుంది అని తెలిపారు. ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని మాజీ ఎంపీటీసీ డబ్బు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

## వృద్ధుల పోషణ బాధ్యత పిల్లలదే

- సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

సూర్య జగిత్యాల



వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే వయోవృద్ధుల చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం కింద అసోసియేషన్ కు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణం కు చెందిన ముత్యపు రాజయ్య, , ధర్మపురి కి చెందిన గద్దే నరహరి, అనసూయలు,మెట్ పల్లి కి చెందిన కర్కల శంకరయ్య,లక్ష్మీలు వయో వృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం కింద తమ కుమారులకు కౌన్సెలింగ్ చేయాలని సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీకి విన్నవించారు. ఈ మేరకు భాదితుల కొడుకులు,కోడళ్లను,కూతుర్ల కు కౌన్సెలింగ్ నిర్వహించారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాదరణ కు గురిచేస్తే సంబంధించిన డివిజన్ల ట్రిబ్యునల్ చైర్మన్ లు అయిన ఆర్డీవో లు వారికి సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని హెచ్చరించారు. కౌన్సెలింగ్ కు స్పందించిన ఆ కుమారులు,కోడళ్లు అందరూ సమానంగా పోషిస్తామని సమ్మతి పత్రాలు కమిటీకి,వారి తల్లిదండ్రులకు రాసి ఇచ్చారు. ఈ కౌన్సెలింగ్ లో లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కమిటీ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్,సత్యనారాయణ, తదితరులున్నారు.

## ఆర్థిక సాయం అందించిన బాల్యమిత్రులు

సూర్య కోరుట్ల రూరల్



కోరుట్ల మండలం లోని అయిలాపూర్ గ్రామానికి చెందిన బండి మధు అనే యువకుడు ఇటీవల అకాల మరణం చెందాడు కాగా అతని బాల్య మిత్రులందరూ మేమున్నాము నీకు తోడు అంటూ మిత్రులందరు కలిసి 2,42,500/- రూపాయలను మధు కూతురు పేరున ఫిక్స్డ్ డిపాజిట్ చేసి అతని కుటుంబానికి బాసటగా నిలిచారు. ఆర్థిక సహాయం చేసి మానవతా స్ఫూర్తిని చాటిన యువకులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమం లో డైనమిక్ బాయ్స్ యూత్ అయిలాపూర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయాలకు టీటీడీ అభివృద్ధి నిధులు మంజూరు

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

సూర్య జగిత్యాల

జగిత్యాల నియోజకవర్గ ఆలయాలకు టిటిడి అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని 9 ఆలయాలకు ఒక్కో ఆలయానికి 10 లక్షల చొప్పున 90 లక్షలు నిదులు మంజూరు చేసిన టిటిడి ఛైర్మెన్, ధర్మకర్తలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల పట్టణం లో శ్రీరామ్ మందిరం,బ్రాహ్మణ వాడ.శ్రీ గుట్ట రాజేశ్వర దేవస్థానం జగిత్యాల,శ్రీ వేంకటేశ్వర దేవస్థానం అంబారిపేట్,శ్రీ కోదండ రామాలయం ధరూర్ క్యాంప్,బీరప్ప దేవాలయం జగిత్యాల,శ్రీ హనుమాన్ దేవాలయం తిప్పన్న పెట్,శ్రీ హనుమాన్ దేవాలయం, సింగరావు పెట్,శ్రీ హనుమాన్ దేవాలయం రాయికల్,శ్రీ రాజ రాజేశ్వర నాగాలయం కొత్త పెట్ లకు ధ్యాన మందిరం,ప్రహారి గోడ,ప్రధాన ద్వారం గేట్ నిమిత్తం నిదులు మంజూరు అయ్యాయన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో ఇది వరకే ఆలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయటం జరిగింది అని ,పనులు కూడా పూర్తి అయ్యాయని గుర్తు చేశారు. బీర్ పూర్ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి గతం లో 30 లక్షల నిధులు మంజూరు చేయగా పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామీ ఆలయం అభివృద్ధి కి సైతం 80 లక్షలు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అంతర్గం గ్రామంలో హనుమాన్ ఆలయ అభివృద్ధికి,నియోజకవర్గం లో ఇతర ఆలయాల అభివృద్ధికి నిధులు కోసం దేవాదాయ శాఖ మంత్రి గారిని కలిసి విన్నవించడం జరిగింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 2 లక్షల రుణ మాఫీ అనేది హర్షణీయం అన్నారు. ఏకకాలం లో అమలు చేయటం అనేది చరిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు కోరే గంగ మల్లు, కుసరి అనిల్,కూతురు రాజేష్,వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు,నాయకులు తక్కురి మల్లేశం,రఘు పతి,రాజన్న,సురేష్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న డిఎస్పి

సూర్య బీర్పూర్



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు ఆషాడ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి )పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీనరసిం హస్వామి వారికి క్షీరాభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు నరసింహ స్వామిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జగిత్యాల డిఎస్పి రఘు చందర్ కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అర్చనాదికాలు జరిపించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదం ఇచ్చి తదుపరి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి దంపతులు

సూర్య- కోరుట్ల



పవిత్ర శయన ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగా కోరుట్ల పట్టణంలోని పురాతన ప్రాశస్త్యం గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు పాడిపంటలతో తులతూగాలని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, రైతు రుణమాఫీ ,పింఛన్ల పెంపు, పేదలకు గృహ నిర్మాణం ,ప్రభుత్వ ఉద్యోగాల నియామకం తదితర ఎన్నికల హామీలన్నీ అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరింత బలాన్ని చేకూర్చాలని ఆ వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,వార్డ్ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణం, పుప్పాల ప్రభాకర్ ,ఎంభేరి సత్యనారాయణ ,మేకల నర్సయ్య తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు పై చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

### -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు కమాన్ పూర్ కాంగ్రెస్ నాయకుల హితవు..

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐ. టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై పదే పదే చౌకబారు ఆరోపణలు చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. పత్రికల్లో, మీడియాలో కనిపించడం కోసం తప్ప ఎలాంటి వాస్తవం లేని నిరాధారమైన ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కు పరిపాటిగా మారిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పలు పదవులు అనుభవించి రాజ్యాంగం విలువలను అపహాస్యం చేసేలా పుట్టుకల గురించి, పోటీ చేయడాల గురించి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంథనిలో పుట్టిన పుట్ట మధు కమాన్పూర్ జడ్పిటిసి గా పోటీ చేసి జడ్పి చైర్మన్



పదవి నిర్వహించిన విషయాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ కూడా పుట్టింది మంథనిలో కాదని పక్కనే గల వేంపాడు లో కాదా అని ప్రశ్నించారు. కమాన్ పూర్ జెడ్పీటీసీ గా పోటీ చేసినప్పుడు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ఐదేండ్లు పదవీ కాలాన్ని కాలయాపన చేశాడే తప్ప కమాన్ పూర్ మండలం లో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. కమాన్ పూర్ మండలం లో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పై, శ్రీను బాబు పై, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా పై ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అర్ధ రహిత విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో.. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సయ్యద్ ఇక్బాల్, నగునూరి నర్సయ్య గౌడ్, ఎండీ. ముస్తాక్, యూసుఫ్ లల్లూ, అనవేణి లక్ష్మి రాజాం,మల్యాల మహేష్ గౌడ్, గుంజపడుగు రవి, నీల రాజయ్య, గెల్లు లింగయ్య, వెంగళి రాజయ్య, కమ్మగోని అనిల్ గౌడ్, బోనాల సత్యం, దేవునూరి చంద్ర మొగిలి, బుర్ర శ్రీను,చాట్ల రాజమల్లు,చాట్ల గట్టయ్య, మల్యాల తిరుపతి, దయ్యాల సురేష్, ఈర్ల పర్వతాలు, జంగపెల్లి శ్రీను, మానక స్వామి,దాసరి రామస్వామి, కమ్మగోని రాజయ్య, పిడుగు బీమ లింగు, నూతి కుమారస్వామి, ఐలి సత్తయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మీరు చేసిన దోపిడి పనులే అందరూ చేస్తారనుకోవడం అవివేకం

### - మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి

**సూర్య, మంథని**

టిఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధుకర్ రాష్ట్ర మంత్రి శ్రీధర్బాబు,ఆయన సోదరులు శ్రీనుబాబు పై మరియు మున్సిపల్ చైర్మన్ పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ మంథని మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు పాలకవర్గ సభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వారు గతంలో చేసిన దోపిడీల ను ప్రస్తుతం శ్రీధర్ బాబు గారు కొనసాగిస్తున్నారు అనుకోవడం వారి అవివేకానికి నిదర్శనమని, తమ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులకు తాము తమ నాయకులు ఎవరు అడ్డుపడరని చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి పుట్ట మధు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంథని నుండి గెలిచిన వ్యక్తి శ్రీధర్ బాబు గారు ఒక్కరే అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మంథని ప్రాంత ప్రజలకు



ఎట్లాంటి అసౌకర్యాలను కలిగిన శీను బాబు గారి ద్వారా నిత్యం అందుబాటులో ఇద్దరు నాయకులు సేవ చేస్తున్నారని అటువంటి ప్రజా సేవ చేసే నాయకులపై విమర్శలు చేస్తే రాజకీయ పుట్టగతులు ఉండవనీ, తాము స్థానికులం కాదంటూ చేసిన ఆరోపణలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నామని, తాము పుట్టి పెరిగిన ప్రాంతం చదువుకున్న ప్రాంతం సైతం మంథని అని, మా యొక్క స్థానికత విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే పుట్ట మధు గారు వారి సతీమణి పుట్ట శైలజని అడిగి తెలుసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు, అక్రమాలకు పాల్పడే చరిత్ర తమ నాయక్నులది, తమ పార్టీ శ్రేణులది కాదని ఆ అలవాటు గతంలో ఉంది గనుక పచ్చకామర్ల వాళ్లకి లోకమంతా పచ్చగా కనబరిచినట్లు అగుపిస్తుందని ఇకనైనా ఇటువంటి చౌకబారు ఆరోపణలు మానుకొని తమ పనులు తాము చూసుకుంటే మంచిదని హితవు పలికారు. పుట్ట మధు ప్రజల్లో కనుమరుగవుతున్న విషయాన్ని తెలుసుకొని నిత్యం వార్తల్లో కనబడాలని ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని, ఆరోపణలు చేయడం కాదు ఆధారాలతో బయటపెట్టాలని, లేనిపక్షంలో ప్రజల నుంచి చీత్కారాలను ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య తో పాటు స్థానిక కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వి కే రవి, గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మా రమేష్, వేముల లక్ష్మి సమ్మయ్య తోపాటు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కమన్పూర్ మాజీ జడ్పీటీసీ కి మతిభ్రమించింది

**సూర్య, ముత్తారం**

కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన ముత్తారం మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య మాట్లాడుతూ అమృత్ టు లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులకు సంబంధించి వివరణ ఇయ్యాలని మాట్లాదిన కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధుకర్ నీకు వచ్చిన ఇంగ్లీష్ మా నాయకుడికి రాదు కావచ్చు నీకు చదువులో ఉన్న అనుభవం మా నాయకునికి ఉన్నదా లేదా ఈ ప్రాంత ఈ రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు ఇక్కడ జరిగే అభివృద్ధి పనులకు ఎవరు కూడా



ఆటంకపర్చవద్దు దీన్ని కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పర్యవేక్షించి పనులు సత్వరమే పూర్తయ్య విధంగా చేయాలని ఆదేశించారు. మంథనికి సంబంధించిన మున్సిపాలిటీ భవనం ఊరి బయట కడుతున్నావని అంటున్నావు ఒకసారి గుండె మీద చేయి వేసుకొని చెప్పు. నీ రాజకీయ భవిష్యత్తుకు ముందు నీవు ఉన్న ఇల్లు ఎక్కడ. అక్కడ ఒక డబుల్ బెడ్ రూం ను శ్రీపాద నిలయం అని చెప్పి మాయమాటలతో, దొంగ మాటలతో ఒక ఇల్లు నిర్మించుకున్న నీవు ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్ళినావు ఆలోచించుకో చిన్న ఇంటి నుంచి వెళ్లి పెద్దింటికి వెళ్లిన నీవు మళ్లీ అక్కడ నుంచి ఎక్కడికి వెళ్ళినావు నీ రాజ భవనం, ఇంద్ర భవనం విశాలమైన ప్రదేశం తీసుకొని పార్కింగ్ చూసుకొని మూడు అంతస్తులు కట్టినావు కదా. అక్రమంగా దోచుకొని సంపాదించిందే కాకుండా మా నాయకుడి పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నావు నీవు ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నావు. ఇది నీ అజ్ఞానానికి నిదర్శనం. మంథనిలో జన్మించి కమాన్పూర్ లో ఎలా నామినేషన్ వేసి జడ్పిటిసిగా ఎలా గెలిచారు అని ప్రశ్నించారు. ఖబర్దార్ పుట్ట మధు మాట్లాడే ముందు కొంచెం సోయి ఉండి మాట్లాడుతున్నారా లేదా అనేది గమనించుకొని మాట్లాడు. ఈ కార్యక్రమంలో బొల్నేని బుచ్చం రావు, బక్కతట్ల కుమార్ యాదవ్, తూటి రఫీ, గాదం శ్రీనివాస్, అనుము సమ్మయ్య, జక్కుల రమేష్, తాటిపాముల శంకర్, వెల్మరెడ్డి సంజీవరెడ్డి, లక్కం ప్రభాకర్, గుడి కొండాల్ రెడ్డి, కుక్కల చందు, సది, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూలై 18న రుణమాఫీ సంబరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లక్ష లోపు రుణాలు మాఫీ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని దృశ్య శ్రవణ మాధ్యమం ఉన్న 14 రైతు వేదికలలో జూలై 18న రుణ మాఫీ సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.ఆదిరెడ్డి బుధవారం తెలిపారు. జూలై 18న గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రిచే రుణమాఫీ ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించి, రైతు వేదికలలో హాజరైన రైతులతో దృశ్య మాధ్యమం ద్వారా ముఖా ముఖి మాట్లాడనున్నారని, జిల్లాలో దృశ్య శ్రవణ మాధ్యమం ఉన్న 14 రైతు వేదికల ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించవచ్చునీ తెలిపారు. జిల్లాలో పెద్దపల్లి మండలం రాఘువాపూర్, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, ఎలిగేడు మండల కేంద్రం ఎలిగేడు, జూలపల్లి మండలం తేలుకుంట, రామగుండం మండలం మేడిపల్లి, పాలకుర్తి మండలం ఎల్కలపల్లి, అంతర్గాం మండల కేంద్రం అంతర్గాం, ధర్మారం మండలం బొట్ల వనపర్తి, కమన్ పూర్ మండలం గుండారం, మంథని మండలం గుంజపడుగు, రామగిరి మండలం కల్వచెర్ల గ్రామాల్లోని రైతు వేదికలు, అలాగే ముత్తారం, ఓదెల, శ్రీరాంపూర్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో ఆయా మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

## ఓపెన్ కాస్ట్ లలో వర్షపు నీరు నిలువకుండా తగు చర్యలు చేపట్టండి

### -నీటి పంపులు సక్రమంగా నడిపించాలి

### - సంస్థ (ప్రాజెక్టు%ు%ప్లానింగ్) డైరెక్టర్ జీ.వి.రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఓసీపీలలో వర్షపు నీరు నిలువకుండా తగు చర్యలు చేపట్టాలని సింగరేణి సంస్థ ప్రాజెక్టు ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి(జి.వి.రెడ్డి) అన్నారు. ఆర్జీ-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గనిని బుధవారం ఆయన సందర్శించారు. 'వ్యూ' పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రత చర్యలు, ప్రణాళికల వివరాలను ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర.సుధాకర రావు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) కాంట్రాక్టర్ కంపెనీ రోజు వారిగా కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని కోరారు. వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని, నీటి పంపులు సక్రమంగా నడిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. డైరెక్టర్ తో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారి కుర్మా.రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కలవేన.ఐలయ్య, సర్వే అధికారి జీ.ఎల్.రాజు తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## రెండు మండలాల్లో ఘనంగా ముగిసిన మొహరం వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ 03 :**

రామగిరి, కమాన్ పూర్ మండలం లో పీరీల పండుగ ( మొహరం) వేడుకలు బుధవారం తో ముగిశాయి. గత పది రోజులుగా మండలంలోని కల్వచెర్ల, రత్నాపూర్, పన్నూరు, నాగపల్లి, బేగంపేట, ఆదివారం పేట,రామయ్య పల్లి,రాజాపూర్, లద్నాపూర్, సింగిరెడ్డి పల్లె, జూలపల్లి, గుండారం, పేరపల్లి, రొంపికుంట, పెంచికలపేట్, కమాన్ పూర్ తదితర గ్రామాల్లో ఈ వేడుకలు ఘనంగా ముగిసాయి. ఆయా గ్రామాల్లో పీరీలను రంగురంగుల పూలతో అలంకరించి ఆయా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మసీదుల వద్ద భారీ ఎత్తున భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పీరిలకు దట్టీలు, కుడుకలు సమర్పించారు. అనంతరం సాయంత్రం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో వద్దకు వెళ్లి పిరిలను శాంతింప చేస్తారు. 10వ రోజు షహదత్ వేడుకలతో మొహర్రం వేడుకలు ముగిసాయి. ఆయా గ్రామాల్లో దుకాణాలు వెలిశాయి. ఆయా గ్రామాల్లో కుల మతాలకతీతంగా మొహరం వేడుకలను నిర్వహించుకున్నారు. అలాగే రామగిరి,కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్.ఐ లు కాట్రాప్ సందీప్, మామిడాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు.



# అందరికీ అందుబాటులో ఉన్న మున్సిపల్ ఆఫీస్‌ను అందని దూరలకు తరలించొదు

## -బిజెపి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి

**సూర్య, మంథని**



మంథని మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ వాడ లో జరిగిన పలు అభివృద్ధి కార్య క్రమాల్లో గత సోమవారం పాల్గొని శంకు స్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు గారి కార్యక్రమంలో మంథని మున్సిపల్ ఆఫీస్ స్థల మార్పిడికి నిర్ణయం తీసుకున్నట్టుగా, ఇక్కడి మంథని ప్రజలకు అందుబాటులో ఉండి పాలనకు సౌకర్యార్థం గా ఉన్న మున్సిపల్ ఆఫీస్ ను మంథని ప్రజానీకానికి దూరంగా ఏర్పాటు చేయడం సరియైనది కాదని, మున్సిపల్ ప్రజలందరికీ దగ్గరగా అందుబాటులో ఉంచాలని బిజెపి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి చైర్ పర్సన్ మంథని మున్సిపల్ లో ఇప్పటివరకు సుమారు 5 నుండి 10 లక్షల రూపాయల ఆధునీ కరణ పనులు చేపట్టారని ,కేవలం రెండు మూడు నెలల వ్యవదిలో మునిసిప ల్ కార్యాలయాన్ని సమూలంగా స్థల మార్పిడి చేయాలి అన్న ఉద్దేశం తీసుకురావడంలో వారి ఆంతర్యం ఏంటో స్పష్టంగా తెలియపరచాలని, అదేవిధంగా ఇన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి మున్సిపల్ కార్యాలయాన్ని ఎక్కడికి మార్చాలి అనుకుంటున్నారో, ఈ సమావేశంలో చెప్పి ఉంటే బాగుండేదని, అంతేకాకుండా ప్రస్తుతం మంథని శివారులో ఉన్నటువంటి దంపింగ్ యార్డ్ మాతాశిశు సంక్షేమ దవాఖాన ఆవరణలో ఉన్నదని పలుమార్లు జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి గారి నాయకత్వం లో భారతీయజనతా పార్టీ పక్షాన అక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తీయాల్సిందిగా గతంలో పలుమార్లు కోరామని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉన్నటువంటి ప్రదేశం లో నిర్మించాలని వారు కోరారు. అంతేకాకుండా ప్రతి వర్షాకాలంలో కేంద్ర ప్రభుత్వం అందించిన నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసినటువంటి మాతా శిశు సంక్షేమ దావఖానా ఆపదలోనే ఉంటుందని, వీలైతే దానిని పునరుద్ధరించడంలో గౌరవ మంత్రివర్యులు వెను వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన వారు కోరారు.ఇట్టి విషయాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాత మాత్రమే మున్సిపల్ ఆఫీస్ మార్పు అనేది జరగాలని భారతీయ జనతా పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేశారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హిందువులు పవిత్రంగా ఆషాడమాసంలో జరుపుకునే తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్దంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందువులు తమ ఇళ్లను చక్కగా అలంకరింపు చేసుకొని మహిళలు తలంటు స్నానం చేసి విష్ణుమూర్తికి, లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండి వంటలను చేసుకుని బంధువులతో కలిసి భుజించారు. దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉపవాసం ఉండి విష్ణుమూర్తికి తులసి దళంతో పూజలు నిర్వహించారు.

## ఘనంగా మొహరం వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలంలోని ధర్మరాజు పల్లి, పెద్ద పాపయ్యపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో బుధ వారం మొహరం పండుగ వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పీరీలను డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పీరీలకు దటీలు కట్టి కొబ్బరికాయలు కొట్టారు. హిందువులు, ముస్లింలు ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో పండుగ ను హిందువులు, ముస్లింలు ఐక్యంగా జరుపుకోవడం విశేషం.

## ట్రాక్టర్ ఢీకొట్టి వ్యక్తి మృతి .... కేసు నమోదు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన మడిపల్లి మొగిలయ్య (68) అనే వృద్ధుడు తన పని పై మండలంలోని శ్రీరాముల పేట గ్రామానికి వెళ్ళి తిరిగి వస్తుండగా ఆనరెడ్డి రమణ రెడ్డి వ్యవసాయ బావి వద్దకు చేరుకోగానే అదే మండలంలోని నరసింహులపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని టిఎస్ 02 యుడి 9116 నంబర్ గల ట్రాక్టర్ తో వెనుక నుండి మృతుడిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని కుమారుడు నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి బుధవారం తెలిపారు.

## వీర జవాన్లకు ఘనంగా నివాళులు

**సూర్య, కరీంనగర్ టౌన్**



మన దేశ భద్రత కోసం మన జాతి రక్షణ కొరకు బార్డర్లో ఉండే సైనికుల కొరకు కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేకుర్తి లో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన ఐదుగురు వీర జవాన్లకు జోహార్లతో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.అంతకుముందు తీవ్రవాదాన్ని రూపుమాపాలని టెర్రరిజం నశించాలని నినాదాలతో ప్లకార్డులతో ప్రదర్శించినాము. ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య బోర్లకుంట రేవంత్ దుర్గం శ్యామ్ కిరణ్ కుమార్ బండారి అశోకు వేణు దుర్గం మల్లేశం .మధు బౌతు అశోక్ దుర్గం కొమరయ్య దుర్గం పోచయ్య, కొండు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. హరిహర నామస్మరణతో ఆలయాలు మారుమోగిపోయాయి.మహిళలు మంగళహారతులు పాడారు. స్వామివారికి మారేడు పత్రి బిల్వపత్రి ఏకబిల్వం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పండ్లు, తీపి వంటలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అర్చక పూజారులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీ

**సూర్య, జూలపల్లి**

మండలంలో నాలుగు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహిస్తున్న అధికారులను బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులను జిల్లా పాలనాధికారి మంగళవారం బదిలీ చేశారని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.జూలపల్లి కార్యదర్శి అనంతుల లచ్చయ్య ధర్మారం మండల కేంద్రానికి, చీమలపేట కార్యదర్శి సంధ్యారాణి పాలకుర్తి మండలం మారేడుపల్లెకు బదిలీ కాగా కుమ్మరికుంట కార్యదర్శి జార్తీ అంజలీధర్ కోనరావుపేటకు, కోనరావుపేట కార్యదర్శి కుంట సంతోష్ బాలరాజుపల్లెకు, కాచాపూర్ కార్యదర్శి శరత్ కుమ్మరికుంటకు,పెద్దాపూర్ కార్యదర్శి పున్నమయ్య చీమలపేటకు,బాలరాజుపల్లె కార్యదర్శి సతీష్ పెద్దాపూర్ కు బదిలీ అయ్యారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి కార్యదర్శి భాస్కర్ రెడ్డి జూలపల్లికి, రామగిరి మండలం బుధవారం పేట కార్యదర్శి శ్రీధర్ కాచాపూర్ రానున్నారు. కాగా ఇంకా ఉత్తర్వులు అందలేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## వ్యక్తి అనుమాదాస్పద మృతి

**సూర్య, మల్యాల**



వ్యక్తి అనుమాదాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన ముత్యంపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఇంటి నుంచి ఉదయం బయటకు వెళ్లిన మల్యాల గంగాధర్(40) బుధవారం సాయంత్రం పొలం వద్ద శవమై కనిపించాడు.మద్యం సేవించి మలవిసర్జనకు వెళ్లి అక్కడే గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పోలీసులకుసమాచారం ఇచ్చిన మేరకు ఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు.

## మహిళా కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద హైదరాబాద్ లో బుధవారం పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ పాల్గొని బొకేను అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర మహిళల హక్కుల ,రక్షణ కలుగుతున్నదని ఆశిస్తున్నానని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ చెప్పినట్లు తెలిపారు.

## సౌదీ నుండి స్వగ్రామం చేరిన అంజయ్య మృత దేహం

### -మంత్రి, ఎమ్మెల్యేలకు గ్రామస్తుల కృతజ్ఞతలు

**సూర్య, చొప్పదండి**



జూన్ 28 న సౌదియారేబియా రియాద్ లో మరణించిన చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య మృతదేహం స్వగ్రామం భూపాలపట్నం చేరింది. అంజయ్య గత నెల 28 న అనారోగ్యంతో మృతి చెందాడు.అయితే మృతదేహం ఇండియాకి రప్పించటానికి గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ఆశ్రయించగా ఎమ్మెల్యే సూచన మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సంప్రదించారు.వెంటనే స్పందించిన మంత్రి సౌదీ లోని ఇండియన్ అంబస్సి కి లెటర్ ద్వారా సమాచారం అందించారు.వెంటనే స్పందించిన సౌదీ అధికారులు పులి అంజయ్య మృతదేహాన్ని ఇండియాకు తరలించారు.పార్థివ దేహాన్ని ఇండియా కు తీసుకరావడినికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు అంజయ్య కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిందూ, ముస్లింలు పీరీలతో వాడవాడలు తిరిగి ఇంటింటా పీరీలతోదర్శనమిచ్చారు. మడిపెల్లి ,కాల్వ శ్రీరాంపూర్, గంగారం, ఊషన్నపల్లి, పెద్ద రాత్ పెల్లి, మోట్లపెల్లి తదితర గ్రామాల్లో పీరీల పండుగ అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మటికీలు నిర్వహించారు. భక్తులు పీరీలకు కుడుకలు, పూలదండలు వేసి ఆశీర్వాదం పొందారు, అగ్నిగుండంలో కట్టెలు వేసి పీరీలను దర్శించుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

**సూర్య, గంభీరావుపేట**



త్యాగానికి ప్రతిగా నిర్వహించుకునే మొహర్రం వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో మొహర్రం పండుగ (పీర్ల )వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పది రోజుల నుంచి సాంప్రదాయబద్ధంగా భక్తులు కుల మతాలకు అతీతంగా ఫాతేహాలు చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద బుధవారం నిర్వాహకులు భక్తులు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి మొక్కుకున్నారు. హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా జరుగుతున్న మొహర్రం సవారి వేడుకలను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పీర్ల చావడి వద్ద భక్తులు సందడి చేశారు. వచ్చిన భక్తులు కందూర్లు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## ఆషాడ మాస గోరింటాకు పండగ మహోత్సవం

**సూర్య, రాయికల్**



ఆషాడ మాసం వచ్చిందంటే చాలు ఏ ఉరిలో ఇంట్లో చూసినా గోరింటాకు సందడే కనిపిస్తుంది. అమ్మాయిల చేతులు గోరింటాకుతో మెరిసిపోతుంటాయి. దీనిలో భాగంగానేరాయికల్ పట్టణం లోని కేశవనగర్ పద్మశాలి మహిళా యువజన సంఘంలో గోరింటాకు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ ఎలిగేటి లతీక మాట్లాడుతూ పురాణాల్లోనూ గోరింటాకు ప్రత్యేక స్థానం ఉందని, ఏళ్ల నుండి వస్తున్న సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నామని, పాశ్చాత్య సంస్కృతిలో పడిపోకుండా ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటూ మహిళలు సంప్రదాయాలు,ఆచార వ్యవహారాల్లో ఏదో ఒక నిగూడా అర్థం ఉంటుందని,అందులో ఒకటి గోరింటాకు పండగని ఆమె అన్నారు.గోరింటలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయని పరిశోధనలో కూడా రుజువైందని,గ్రీష్మంలో మన శరీరంలో వేడి ఎక్కువగా ఉండి,బయటి వాతావరణం చల్లగా ఉంటుంది,దీంతో శరీర ఉష్ణోగ్రత తగ్గి,జ్వరాలు,అనారోగ్య సమస్యలు, ఎక్కువగా వస్తూ ఉంటాయని,గోరింటాకు లోని ప్రత్యేక గుణం వల్ల, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని,అందుకే ఆషాడంలో గోరింటాకు అర చేతిలో,పాదాలకు పెట్టుకుంటారని, ఈ కాలంలో గోరింటాకు తప్పక పెట్టుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా పద్మశాలి యువజన సంఘ సభ్యులు ఎలిగేటి షర్మిల,గంట్యాల లక్ష్మి శ్రీ,వార్డ్ ,బొమ్మ కంటి పద్మ,ఆడెపు రమ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

## - సిరిసిల్ల నేత కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటా.

## -సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల నేత కార్మికుల సమస్యలు పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనమనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం సిపిఐ పార్టీ హైదరాబాదు రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుంటి వేణు, లాల్ బహుతా చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పంతం రవిలు సిరిసిల్ల నేత కార్మికుల సమస్యలపై కూనమనేని కి వినతి పత్రం సమర్పించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమంలోని సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కూనమనేనికి విన్నవించారు. పవర్లూమ్ కార్మికుల సమస్యపై సానుకూలంగా స్పందించిన ఆయన



రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, పవర్ లూమ్ కార్మికుల సమస్యలపై చర్చిస్తామని, సమస్య పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణ కొరకు తాను పూర్తి బాధ్యత తీసుకుంటానని,అదే క్రమంలో సమస్య పరిష్కరించేంతవరకు కార్మికులు ఎవరు కూడా ఆందోళన చెందకుండా,ఆత్మహత్య చేసుకోకుండా ఉండాలని కోరారు. ప్రజా,కార్మిక పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆయన,ఇప్పటికే ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లామని, ఆయన కూడా సానుకూలంగా ఉన్నారని అన్నారు.కార్మికుల ఎవరు ఆందోళన చెందవద్దని,అవసరమైతే పార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ సమావేశాల సమయంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. సిరిసిల్లలోని కార్మికులు,ఆసాములు ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమస్యకు బాధ్యులైన సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ ఈ మధ్యకాలంలోనే సుమారు పదిమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న గాని స్పందించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.

# సహకార సంఘ పెట్రోల్ బంక్ ను పునః ప్రారంంచిన కొండూరు రవీందర్ రావు

## -రైతులకు, ప్రయానికులకు సౌలభ్యంగా అందుబాటులోకి... - 24 గంటలు అందుబాటులో ఉండేలా చూస్తాం..

## -న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు..

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో భారత్ పెట్రోలియం, పెట్రోల్ డీజిల్ బంకును బుధవారం న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు, నాయకులు ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి పునః ప్రారంభించారు. అనంతరం కొండూరు మాట్లాడుతూ బంకు మళ్లీ పున: ప్రారంభంలో ఉంచడం రైతులకు శుభపరిణామం అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 42 పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసుకున్నామని రైతులకు ప్రయాణికులకు సౌలభ్యంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు., కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించడంతో సహకార వ్యవస్థకు మేలు జరిగే విధంగా మంచి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దానివల్ల బంకులు పునరుద్ధరణ సాధ్యమైంది. కేంద్రంలో సహకార శాఖ ఏర్పాటు కావడం వల్ల సాధ్యమైంది. కేంద్రమంత్రి అమిత్ షాను కలిసి విజ్ఞప్తి చేశాము. సిరిసిల్ల జిల్లాలో 10 సంఘాలు 8 బంకులు ఉన్నాయి. 24 గంటలు ఓపెన్ ఉండేలా ప్రయత్నం చేస్తామని 26 రకాల సౌకర్యాలతో సిఎస్సి కేంద్రాలు సింగల్ విండోస్ లో



ఏర్పాటు చేసుకున్నామని, నష్టాల బాట నుండి గంభీరావుపేట సింగల్ విండోను 30 కోట్లతో వ్యాపారం చేస్తున్నామన్నారు. గంభీరావుపేట కేడీసీసీ బ్యాంక్ 100 కోట్లతో కొనసాగుతుంది. కొనుగోళ్లతో స్థానికులకు ఉపాధి రైతులకు ప్రయోజనం కల్గుతుందని వినియోగదారుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఉపాధ్యక్షుడు ఎర్ర రామాంజనేయ గౌడ్, భారత్ పెట్రోలియం ఏరియా మేనేజర్ శ్రవణ్ జిత్ మాజి జడ్పీటీసీ మల్లుగారి నర్సయ్య గౌడ్ మాజీ సర్పంచు కటకం శ్రీధర్ పంతులు, మాజి ఏఎంసి చెర్మన్ లు లింగన్న గారి దయాకర్ రావు,కొత్తింటి హనుమంత రెడ్డి సింగల్ విండో డైరెక్టర్లు మల్యాల రాజ్ విర్ పురం రాజేశ్వర్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి గౌడ్ నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి గోగు లింగం యాదవ్ చెవుల మల్లేశం యాదవ్ ఎడబోయిన రాజు ఎగదండీ స్వామి గడ్డి హరీష్ సింగల్ విండో కార్యదర్శి రాజిరెడ్డి మేనేజర్ సత్యం రావు రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆషాడ మాస తొలి ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. హింద ువుల తొలి పండుగ తొలి ఏకాదశి పర్వది నాన్ని సిరిసిల్ల పట్టణంలోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పలు దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తొలి ఏకాదశిని షైనీ ఏకాదశి కూడా అని పిలుస్తారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శివనగర్ శివాలయంలో, గాంధీనగర్ శ్రీ రుక్మిణి విఠేశ్వర స్వామి దేవాలయం,శ్రీ విశ్వనాథ దేవాలయం,శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో తొలి ఏకా దశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.నేటి ఉదయం నుంచి వేదం మూర్తులైన బ్రాహ్మణోత్వంలో సమక్షంలో పలు దేవాలయాల్లో జలాభిషేకం, క్షీరాభిషేకం అలాగే పంచామృతాభిషేకాలు నిర్వహించారు అనంతరం భక్తుల దర్శనార్థం సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు పట్టణంలోని పలు దేవాలయాల కు భక్తులు నేటి తెల్లవారుజాము నుండి మొదలు కొని సాయంత్రం వరకు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు ఆర్టీసీ బహుమతులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల బస్ డిపో పరిధిలో డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళలకు డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ వెల్లడించారు. సిరిసిల్ల బస్ డిపో ద్వారా సిరిసిల్ల వరంగల్,సిరిసిల్ల కరీంనగర్ రూట్లలో కొత్తగా ప్రవేశపెట్టిన డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు 15 రోజులకు ఒకసారి డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు గతంలో ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు మొదటి 15 రోజులలో ప్రయాణించిన మహిళలను బుధవారం డ్రా ద్వారా ఎంపిక చేశారు. కరీంనగర్,వరంగల్ రూట్ లలో డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళల నుండి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులకు బుధవారం డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు మేనేజర్ వెల్లడించారు. విజేతలకు ఫోన్ ద్వారా సమాచారం అందించి బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ముస్తాబాద్ నూతన ఎస్సైగా గణేష్ బాధ్యతలు

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా గణేష్ బాధ్యతలు స్వీకరించాడు.మొన్నటి వరకు ఉన్న ఎస్సై శేకర్ రెడ్డి బదిలీపై కరీంనగర్‌కు వెళ్ళగా అతని స్థానములో సిహెచ్ గణేష్ మంగళ వారము బాధ్యతలు చేపట్టాడు.ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ గణేష్‌కి మండలములోని రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచే లక్ష రూపాయలలోపు రుణమాఫీ

### -మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు

**సూర్య చందుర్తి**

నేటి నుంచి రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపడుతుందని చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు బుధవారం రోజున పాత్రికేయుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి లక్ష రూపాయల లోపు రుణమాఫీ ప్రతి రైతుకు కల్పిస్తుందని ఈరోజు సాయంత్రం మూడు గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఇట్టి కార్యక్రమ విధివిధానాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా రైతులతో ముఖాముఖి ద్వారా తెలియజేస్తారని కాన్ఫరెన్స్ కార్యక్రమము చందుర్తి రైతు వేదికలో వీక్షించవచ్చని ఇట్టి కార్యక్రమాన్ని మండల రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**



తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా బుధవారం చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో నిర్వహిస్తున్న అఖండ భజన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తొలి ఏకాదశి పర్వదినాన సాధు సజ్జన భజన మండలి వారి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో 24 గంటల అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, దాని వలన వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలకు కోదువ లేకుండా ప్రజలంతా సుఖ సంతోషంల తో ఉండేలా అమ్మవారి దీవిస్తుందని అన్నారు. గత 20 సంవత్సరాలుగా వివిధ హోదాలలో భజన కార్యక్రమానికి హాజరవుతున్న తాను ప్రస్తుతం శాసనసభ్యుని హోదాలో హాజరవ్వడం సంతోషకరంగా ఉందని అన్నారు. అమ్మవారి దయతో కరువు కాటకాలు రాకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు అలాగే వివిధ కీర్తనలతో అమ్మవారి భజనలు చేస్తున్న కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ భాశెట్టి భాస్కర్ పూజారి అయచితుల పవన్ శర్మ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ సాదు సజ్జన మండలి కళాకారులు రాజురి జనార్దన్ మేడిశెట్టి డిసి రాజు దేవుడు మల్లేశం శిరిడి మల్లేశం రాజురి రాజయ్య సద్గుణ చారి విష్ణు మర్రి లక్ష్మన్ రాజురి రవీందర్ కత్తి శంకర్ నాయకులు గొట్టే ప్రభాకర్ పులి సత్యం దారం రామచంద్రం చిలుక త్రిభువన్ ఉలిసే గిరిప్రసాద్ సుంకి శ్రీనివాస్ బీజేపీ నాయకులు సిరికొండ శ్రీనివాస్ చిత్రం తిరుపతి రాఖీ శ్రీహరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సైకాలజిస్ట్ లకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాద్ లో సైకాలజిస్ట్స్ లకు నైపుణ్య శిక్షణ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్ల తెలిపారు.సిరిసిల్లలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ట్రాంజాక్షనల్ అనాల్సిస్,మానవ సంబందాలు వారి వ్యక్తిత్వ విశ్లేషణపై ఒక రోజు శిక్షణ నిర్వహించబడును.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ లతో పాటు విద్యార్థులు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,సైకాలాజీ కోర్సును అభ్యసిస్తున్న వారు పాల్గొనవచ్చని తెలిపారు.ఈ శిక్షణలో పాల్గొనదలిచినవారు ఈనెల 19వ తేదీ వరకు వారి వివరాలను నమోదు చేసుకోగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ లు అడేపు వేణు,అలవాల ఈశ్వర్,దాసరి తిరుమల,ఏలగొండ ఆంజనేయులు, అయ్యప్ప రాము పాల్గొన్నారు

# సొసైటీ ల ద్వారా రైతులకు నాణ్యతతో పెట్రోల్, డిజిల్ అందుబాటులో

### - మానకొండూరు ఎమ్మెల్యే. డా. కవ్వంపెల్లి సత్యనారాయణ.

### - గాలిపల్లి, ఇల్లంతకుంట లో పెట్రోల్ బంకులను పునఃప్రారంభించిన ఎమ్మెల్యే, కె డిసిసిబి చైర్మన్ లు

**సూర్య, ఇల్లంతకుంట**

రైతులకు నాణ్యత తో కూడిన పెట్రోల్, డిజిల్ ను అందుబాటులో వుండేలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలం లోని గాలిపల్లి, ఇల్లంతకుంట లో సొసైటీల ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ బంకులను మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ,కేడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావులు కలిసి పునఃప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో భారత్ పెట్రోల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు అత్యాధునిక సాంకేతికంగా బంకులు ఏర్పాటు చేసి అందుబాటులో 24 గంటలు సేవలో వుంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గతం లో సహకార సంఘాలు లో బడ్జెట్ లో ఉండేవని, నేడు రైతుల సహకారం తో లాభాల బాటలో



పయనించేలా కృషి చేసిన, చేస్తున్న కేడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావుకు అభినందనలు తెలుపుతూ కొనియాడారు. కేడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ సొసైటీల ద్వారా గతం లో ఏర్పాటు చేసిన కాంజ్యుమర్ బంకుల వల్ల కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న విషయంలో ప్రత్యేక చొరవ చూపి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం వల్లనే వాణిజ్య బంకులుగా మార్పు చేసుకుని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి తో బంకులను పునఃప్రారంభించుకున్నామని,ఇప్పటికే 42బంకులను,అందులోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే 11 బంకులను పునఃనిర్మాణం చేసుకుని ప్రారంభం చేసుకుని అమ్మకాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సొసైటీలు భావితరాలకు ఎంతగానో ఉపయోగపడుతూ కొంత మేర నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్గుతుందన్నారు. రైతులంతా సద్వినియోగం చేసుకొని సంఘాలాభివృద్ధికి తొడ్పాడలన్నారు.తొలి సారిగా వచ్చిన ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణను, కేడిసిసిబిచైర్మన్ కొండూరు రవీందర్ రావు లను ఇల్లంతకుంట, గాలిపల్లి సొసైటీ పాలక వర్గాలు పూల బొకేలతో స్వాగతం పలికి,శాలువా లు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు సి ఈ ఓ సత్యనారాయణ,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,గాలిపల్లి చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి, వైస్ చైర్మన్లు గొడుగు తిరుపతి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి పి సి ఎల్ సేల్స్ ఆఫీసర్ శరణ్ జిత్,సి ఈ ఓ లు రవీందర్ రెడ్డి, నంది మల్లేశం,మాజీ ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి, నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్,సొసైటీ డైరెక్టర్లు, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో అధికారుల తనిఖీలు

### - మిల్లులో ధాన్యం నిల్వల పరిశీలన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని ఎస్సార్ రైస్ మిల్లు లో సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలకు వాస్తవ నిల్వకు తేడాను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ కృష్ణ, పెద్దపల్లి సివిల్ సప్లై డిఎం శ్రీకాంత్ రెడ్డి, హుజురాబాద్ తహశీల్దార్ విజయ్ కుమార్, సివిల్ సప్లై డిటి వసంతరావు లు ఎస్సార్ ట్రేడర్స్ లోని 2022 - 2023 రబి సీజన్ లో తీసుకున్న ధాన్య%శీ% యొక్క రికార్డుల నిల్వలను వారు పరిశీలించారు. కాగా రబి సీజన్ లో వారు తీసుకున్న ధాన్యం



50,894.80 క్వింటాలని, మర ఆడించిన ధాన్యం 15181.85 క్వింటాలు, ఉండాల్సిన ధాన్యం 24017.12 క్వింటాళ్లు కాగా మిల్లులో రికార్డులో చూపిన ధాన్యం లేదు. వ్యత్యాసం 14,805.52 క్వింటాళ్లు ఉన్నట్లు కనుగొన్నారు. ఈ వ్యత్యాసం ఎందుకు ఉంది అని అధికారులు మిల్లు యజమాని బొబ్బల రాజిరెడ్డిని ప్రశ్నించారు. వ్యత్యాసం ఉన్న ధాన్యంను చూపాలని లేక దాని విలువ డబ్బులు కట్టాలని మిల్లు యజమాని బొబ్బల రాజిరెడ్డికి ఆదేశించారు. వ్యత్యాసం ఉన్న ధాన్యం కానీ దానికి సరిపడే డబ్బులు కానీ టెండర్ దారునికి గడువులోగా చెల్లిస్తానని యజమాని రాజిరెడ్డి అధికారులకు వ్రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఈ తనిఖీల్లో హుజురాబాద్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఇల్లందుల వినోద్ కుమార్, పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్లనే మిల్లుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇకనైనా సంబంధిత అధికారులు మరిన్ని తనిఖీలు చేస్తే మిల్లుల్లో ఉన్న ధాన్యం నిలువల తేడాలు బయటపడతాయని ప్రజలు అంటున్నారు.

# మొహారం ఒక వేడుక కాదు త్యాగానికి ప్రతీక

**సూర్య సిరిసిల్ల టౌన్**

కులమతాలకు అతీతంగా మొహరం వేడుకలను సిరిసిల్లలో అత్యంత వైభవంగా జరిగాయి.హసేన్ హుస్సేన్ ల త్యాగానికి గుర్తుగా జరిగే ఈ వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి.ముస్లింల తొలి పండగ మొహరం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కుల మతాలకతీతంగా జరిగే ఈ పీరీల వేడుకలు సిరిసిల్లలో ఘనంగా జరిగాయి.మొహరం ఒక వేడుక కాదు త్యాగానికి ప్రతీక. తెలంగాణలో మొహరం వేడుకలను పీర్ల పండుగ గా పిలుస్తారు.తొమ్మిది రోజులపాటు పీర్లను స్థాపించి ప్రతినిత్యం ప్రత్యేకంగా దట్టమైన కూదు పొగలు డప్పు చప్పులతో వేడుకలు నిర్వహించి చివరి రోజు అయిన ఈ రోజు పేర్లను అందంగా తీర్చిదిద్ది డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా పురవీధుల గుండా ఊరేగించారు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.14వ శతాబ్దంలో జరిగిన పోరాటంలో ముస్లింలు తన ప్రాణాల్ని అర్పించడం జరిగిందని దీనికి చిహ్నంగా త్యాగానికి ప్రతి ఈ మొహరం వేడుకల్ని జరుపుకుంటారు.పీరీల ముందు అసైదుల హారతి కాల గజ్జల గమ్మతి అంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు.ఊరేగింపు సమయంలో





పీర్లకు కుడుకల దండలు,దస్తీలు కట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. మరోవైపు జమా మస్జిద్,మదీనా మజీద్ మిత్రుల సహాయంతో సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట్,కొత్త బస్టాండ్ లో మొహర్రం పండుగ సందర్భంగా ప్రజలకు షరబత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పట్టణ సీఐ కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నసీర్ మౌలానా,బాబా బాయ్,సయ్యద్ సలీమ్. రఫీక్.పాషా,అజ్మత్,సొఫ్యాన్,సులేమాన్,ఫైజాన్, అజహాన్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శాకంబరీ ఉత్సవాలు

### - గోరు చిక్కుడు కాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా బుధవారం అమ్మవారిని గోరుచిక్కుడు కాయల మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# రైతు భరోస పథకం అమలు పై రైతుల వద్ద నుండి అభిప్రాయ సేకరణ వర్కుషాప్

### - కరీంనగర్ జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతు భరోస పథకం అమలుపై రైతుల వద్ద నుండి అభిప్రాయాలు, సూచనలు తీసుకునుటకు , ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రైతుల సమావేశం.తేది:19-07-2024 శుక్రవారం రోజున ఉదయం 10:30 గంటలకు V -Convention,బొమ్మకల్ ,బైపాస్ రోడ్, కరీంనగర్ నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనది . ఇట్టి కార్యక్రమం లో రైతు భరోస పై కాబినెట్ సబ్- కమిటీ చైర్మెన్, సభ్యులు అయిన బట్టి విక్రమార్క , చైర్మెన్, ఉప ముఖ్యమంత్రి,ఫైనాన్స్ ,ప్లానింగ్ , ఎనర్జీ శాఖ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ బీ ఇండస్ట్రీస్, కామర్స్ & శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి..... తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ , మార్కెటింగ్ , కో -ఆపరేషన్ , హ్యాండ్లూమ్, టెక్స్టైల్స్ శాఖ మంత్రి.... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ &హౌసింగ్ , ఇన్ఫర్మేషన్ , పబ్లిక్ రిలేషన్స్ శాఖ మంత్రి పాల్గొంటారు. అలాగే జిల్లా ఇంచార్జి మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ,నీటి పారుదల ... ఫుడ్ , సివిల్ సప్లైస్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణ,బి సి సంక్షేమ శాఖ మంత్రి కూడా పాల్గొంటారు. వీరితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని రాజ్యసభ సభ్యులు , MLCలు ,MLAలు మొదలగు వారు పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమం లో రైతులతో ముఖా ముఖి చర్చ ద్వారా అభిప్రాయ సేకరణ చేసి , రైతు భరోస పథకం లబ్దిని అర్హులు అయిన రైతులు పొందే విధంగా సూచనలు సలహాలు తీసుకొని వాటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించబడుతుందనీ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు

### - భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

**సూర్య, వీణవంక**

మొహర్రం పండుగ సందర్భంగా వీణవంక మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పీర్లను గ్రామంలో ఊరేగించి ఉత్సవాలను జరుపుకోగా కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని పూజించారు. పెద్ద ఎత్తున ఉత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహించగా ఈసారి కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. పీర్లను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పు చప్పుళ్లతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. తెల్లవారుజామున మొహర్రం వేడుకల్లో భాగంగా పీర్ల సవారీతో గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారిపొడవునా నీరుపోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ గౌరవ అధ్యక్షులు మహబూబ్ అలీ, అధ్యక్షులు రజాక్, ఉపాధ్యక్షులు అమర్, సభ్యులు హాజీమియా, బందేఅలీ, రోషనలి, సర్వర్, పోచయ్య, ఆరిఫ్, హుస్సేన్ అలీ, ఇమ్రాన్, అన్వర్, రహీం రాజు, చోటు మియా, అప్పు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం...మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల కేంద్రంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు రామగిరి, మండల ఆర్ఎంపీ, పిఎంపీ డాక్టర్లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంథని డివిజన్ ఆర్ ఎంపి, పీఎంపీల అధ్యక్షుడు కసివోజ్జుల వీరాచారి, జిల్లా కోశాధికారి శంకర్, డివిజన్ సెక్రెటరీ పైడయ్య లు హాజరై మాట్లాడారు.. సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇచ్చేందుకు జీవో జారీ చేయాలని, మంగళవారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో తెలపడం సంతోషకరమన్నారు. అలాగే గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారామెడికల్ బోర్డు ద్వారా కొంతమంది ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ఎంపీపీలను గుర్తించలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న శ్రీధర్ బాబు ఆర్ఎంపీ పీఎంపీల సమస్యల పరిష్కారం చేస్తానని మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎంపి, పీఎంపీలను గుర్తించినందుకు మంథని డివిజన్ తో పాటు రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఆర్ఎంపి, పిఎంపిల అధ్యక్షులు డాక్టర్ బొద్దుల జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ వొల్లాల మల్లేష్, ట్రెజరరీ అనిల్, ఉపాధ్యక్షులు రమేష్, సుభాష్, శంకర్, సురేష్, ఇజ్జగిరి రాజు, ఆనంద్, రాము తో పాటు సీనియర్ ఆర్ ఎంపి, పీఎంపీ లు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ పై ప్రజలకు అవగాహన పెంచాలి

**-మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**

**సూర్య,రాయికల్**



న్యాయ వ్యవస్థ పై న్యాయవాదులు ప్రజల్లో నమ్మకం పెంచాలని మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు.బుధవారంఅంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కొత్తపెల్లి రంజిత్,బొల్లె రమేష్,అల్లే పురుషోత్తం,అల్లే వనిత,మచ్చ శేఖర్,చిట్యాల నిఖిల్,మాచర్ల స్వప్న,శ్రీలక్ష్మి లను శాలువా,మెమెంటుతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాలను ప్రజలకు వివరిస్తూ, న్యాయం కోసం పోరాడాలన్నారు.న్యాయం కోసం వచ్చిన ప్రజలకు అండగా ఉండి న్యాయ సలహాలు అందించి న్యాయం జరిగేలా పోరాటం చేయాల్సిన బాధ్యత అడ్వకేట్ లకే ఉందన్నారు.న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్.సి మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,బొమ్మకంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాలకు హాజరుకండి

**-మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని గుండారం రైతు వేదిక నందు రుణ మాఫీ సంబరాలు గురువారం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ తెలిపారు. రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు జరుగుతాయని అన్నారు. ఈ నెల 18వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు ముఖ్యమంత్రి నేరుగా రుణమాఫీ లాంఛనంగా ప్రారంభం, లబ్ధిదారులతో రైతు వేదికలలో ముఖాముఖి మాట్లాడుతారని తెలిపారు. గుండారం రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు, వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, సొసైటీ బ్యాంక్ సిబ్బంది, బ్యాంకు ప్రతినిధులు ,మంత్రు లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ – తాజా ప్రజా ప్రతినిధులు పాల్గొంటా రని తెలిపారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో ఇట్టి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## దరఖాస్తు గడవు పొడగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ప్రభుత్వ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా 10 నెలల పాటు ఇవ్వనున్న యు.పి.ఎస్.సి.-సివిల్ సర్వీసెస్ 2025 ప్రిలిమినరీ, మెయిన్స్ ఉచిత కోచింగ్ కొరకు దరఖాస్తు తేదీ గడువును జూలై - 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్ తెలిపారు.జిల్లాలోని అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకొని https://studycircle. cgg.gov.in/ TGSWCSATRegistration24.doలింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు స్టడీ సర్కిల్ వెబ్సైట్ tsstudycircle.co.inను చూడాలని ఎం. నాగలైశ్వర్ తెలిపారు.

## గ్రామాలలో ఘనంగా మొహర్రం వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట, అల్లిపూర్ తదితర గ్రామాలలో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పులివేషాధారణలో, విచిత్ర వేషాధారణాలతో పలువురు వ్యక్తులు చేసిన విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పీరీలను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్తూ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## ఏకలవ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాష్ట్రంలో ఏకలవ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నిధిని విడుదల చేయాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు రేవెల్లి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి పట్టణంలో బుధవారం ఏకలవ్య జయంతి వేడుకలు తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏకలవ్యుని చిత్రపటాని పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రైబల్ కార్యాలయం ఏర్పాటుచేసి ఎరుకల సభ్యులకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఎరుకల జాతి అభ్యున్నతికి ఏకలవ్యుని బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, ఏకలవ్య సేవా సమితి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, దాసరి కిష్టయ్య, లోకిని మల్లేష్, రేవెల్లి శీనయ్య, మానుపాటి సంపత్, వెంకటేష్, సార్ల సాయిలు, మానుపాటి ఆంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు ట్యాంక్ జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో రుణమాఫీ సంబరాలు

**-నేటి నుండి లక్షలోపు రుణాలు మాఫీ.**

**-ఏవో నాగార్జున రావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఈనెల 18 న మధ్యాహ్నం మూడు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల రుణమాఫీ లాంఛనంగా ప్రారంభించనున్నారని అందుకుగాను రైతు వేదికల్లో సంబరాలు నిర్వహించనున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారి నాగార్జున తెలిపారు. రైతు రుణమాఫీని రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని మొదటి రోజు ఒక లక్ష వరకు రుణాలు ఖాతాల్లో జమ అయితాయి అన్నారు. మండలంలో రైతు రుణమాఫీ ద్వారా మొదటి విడుతలో భాగంగా శ్రీరాంపూర్ 315, ఎదులపూర్ 74, రత్నల్లి 169, పేగాదపల్లి 291, మడిపల్లి 171, గంగారాం 169, మిర్జంపేట్ 203, కిస్టెంపేట 113, మొట్లపాల్లి 103, తారుపల్లి 151, మల్యాల 160, పందిళ్ళ 207, పెద్దంపేట్ 102, వెన్నంపల్లి 178, మంగపేట్ 137, కూనరం 227, జాఫర్ ఖాన్ పేట్ 19 మొత్తం 2789 మంది రైతులకు లబ్ధి చేకూరనుందని మండల వ్యవసాయాధికారి డి నాగార్జున తెలిపారు. గురువారం మధ్యాహ్నము 3 గంటలకు రైతులు శ్రీరాంపూర్ రైతువేదిక లో హాజరుకావాలని ఏవో నాగార్జున కోరారు.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయ్యాలి

**సూర్య మేడిపల్లి**



రైతులకు ఏకకాలంలో ఏటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయ్యాలి అని బుధవారం రోజు మేడిపల్లి మండల రెడ్డి సంఘం ప్రెసిడెంట్ నోముల నరసింహారెడ్డి కోరారు.మండలంలోని పొరుమల్ల గ్రామంలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని అని అన్నారు.ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ పై విడుదల చేసిన జీ ఓ తో రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని, చాలామంది రైతులు రుణమాఫీ కి దూరమవుతారని అన్నారు.రైతులకు వ్యతిరేఖంగా ఉన్న జీ ఓ ను రద్దుచేసి రైతులందరికీ న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సురకంటి అంజిరెడ్డి,కందరి శ్రీధర్ రెడ్డి,కాలగిరి రాజేందర్ రెడ్డి,పెద్దిరెడ్డి ప్రణయ్,గుర్రాల శ్రీనివాస్, పెద్దిరెడ్డి లక్ష్మీనారాయణ,బేతి జలపతి,అన్రెడ్డి తిరుపతి రెడ్డి,తూకుంట్ల రాజన్న,మిట్టపల్లి తిరుపతిరెడ్డి,దొంగ రవి, సల్ల మల్లారెడ్డి,దొంగ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## సి.హెచ్.ఎన్వి కృష్ణారావు సేవలు మరువలేనివి

**సూర్య, రాయికల్**



భగవత్ స్వరూపులు చిరస్మరణీయులు కనిపించని దేవుడు ఎక్కడున్నాడో కానీ కనిపించిన దేవుడు స్వర్గీయ సిహెచ్ఎన్వి కృష్ణారావు సేవలు మరువలేనివి అని పలువురు వక్తలు కొనియాడారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నివేదిత వృద్ధాశ్రమంలో సాయప్ప ట్రస్ట్ చైర్మన్,వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు చెన్నమనేని నివేదిత కృష్ణారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాయికల్ మండలం తో పాటు,వివిధ గ్రామాలలో ఎన్నో దేవాలయాలు నిర్మించి,ఎందరో నిరుపేదలకు అండగా నిలిచి, ప్రస్తుతం వృద్ధాప్యంలో కూడా వృద్ధులను ఆదరిస్తు,ఆశ్రయం కల్పించిన గొప్ప వ్యక్తి కృష్ణారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవ సమితి అధ్యక్షులు కంటే విష్ణు, ఉపాధ్యక్షులు సిరికొండ రాజేందర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు,బీసీ కమిటీ ఆర్గనైజర్ అనుపురపు లింబాద్రి గౌడ్, సలహాదారుడు నేతుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి పర్యటన

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి. దేవెంకటేశ్వర్ రెడ్డి బుధవారం రామగుండం ప్రాంతంలో పర్యటించి ఇక్కడి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుతో పాటు రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్.ఎఫ్.సి.ఎల్) కర్మాగారాన్ని సందర్శించారు. ఈ మేరకు జిడికె ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-5 పని స్థలాలను పరిశీలించిన డైరెక్టర్ ప్రస్తుత వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. డైరెక్టర్ వెంట సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, ఏరియా-3 జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, కాలరీ మేనేజర్ అనిల్ గబలే, సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాస్, సర్వే అధికారి చంద్రమౌళి తదితరులు ఉన్నారు. అనంతరం ఆర్.ఎఫ్.సి.ఎల్ కర్మాగారాన్ని సందర్శించిన డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి యూరియా ఉత్పత్తికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి యూరియా ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుందో స్వయంగా పరిశీలించారు.

## మత ప్రచారాన్ని అడ్డుకున్న హిందూ సంఘాలు

**సూర్య ఓదెల**

మండలంలోని శానాగొండ ,పోత్కపల్లి గ్రామాల్లో కొందరు క్రిస్టియన్ మతం ప్రచారకులు మత ప్రచారం చేస్తూ తిరగడంతో స్థానిక బిజెపి, ఆర్ఎస్ఎస్ , బజరంగ్ దళ్ ,హిందూ సంఘాలు వారిని అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. మత ప్రచారం చేస్తున్న క్రిస్టియన్స్ సభ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇరు వర్గాల తోపులాట తో ఆ ప్రాంతం ఒక్కసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. జై శ్రీరామ్ నినాదాలతో హిందూ సంఘాలు వారిని అడ్డుకున్నాయి సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్రిస్టియన్ మత ప్రచారం చేసే వారిని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం యూత్ జిల్లా కార్యదర్శి పృథ్వీరాజ్, అనిల్ రావు, పులి కొమురయ్య ,శనిగరపు రవీందర్ సదన్ కుమార్, శ్రీనివాస్, రాకేష్, వంగల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. హరిహర నామ స్మరణతో ఆలయాలు మారుమోగిపోయాయి.మహిళలు మంగళహారతులు పాడారు. స్వామివారికి మారేడు పత్రి బిల్వపత్రి ఏకబిల్వం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు చేశారు.

## గోదావరి నది తీరం పర్యవేక్షించిన చైర్ పర్సన్ ,పాలకవర్గ సభ్యులు

**సూర్య మంథని**



తొలి ఏకాదశి సందర్భంగా మంథనిలో గోదావరి నది తీరం పర్యవేక్షించి అనంతరం శ్రీ గౌతమేశ్వర దేవాలయానికి వెళ్లి మంథని పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌతమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలను మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి ,పాలక వర్గ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య , స్థానిక కౌన్సిలర్ గుండా విజయ లక్ష్మి - పాపారావు, పాలక వర్గ సభ్యులు చొప్పకట్ల హనుమంతు, వి. కే రవి, వేముల లక్ష్మి - సమ్మయ్య పాల్గొన్నారు.